జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
మహబూబ్‌నగర్
నాగర్ కర్నూల్, వనపర్తి
జోగులాంబ గద్వాల
నారాయణపేట





గురువారం, జనవరి 8, 2026 పేజీలు: 7

# ఈవీఎంల భద్రత అత్యంత కీలకం

## -జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



**నాగర్ కర్నూల్ :07 జనవరి ప్రజా జ్యోతి**
ఈవీఎం ల భద్రత అత్యంత కీలకమని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు.బుధవారం నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్‌రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు ప్రతినెలా నిర్వహిస్తున్న ఈవీఎం గోదాం తనిఖీల్లో భాగంగా జిల్లా కేంద్రంలోని ఈవీఎం (ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషిన్) గోడౌన్‌ను పరిశీలించారు. ఈతనఖీలో గోదాంలో భద్రపరిచిన ఈవీఎంలు,వాటి భద్రతకు ఏర్పాటు చేసిన పటిష్టమైన ఏర్పాట్లు,

- మిగతా 2లో..

### సంక్రాంతి పండుగకు ముందే

# రైతు భరోసా?



**-యాసంగి సాగు కోసం ప్రభుత్వం పెట్టుబడి సాయం**
**-సంక్రాంతి పండుగకు రైతు భరోసా నిధులు**
**-అన్నదాత లకు సంక్రాంతి పండుగకు సంబరాలు**
**-గ్రీన్ సిగ్నల్ ఇచ్చే యోచనలో రాష్ట్ర ప్రభుత్వ సమాచారం**

**కొల్లాపూర్ జనవరి 7 ప్రజా జ్యోతి**
తెలంగాణలోని రైతులకు రాష్ట్ర ప్రభుత్వం సంక్రాంతి కానుక ఇవ్వ నుంది పండుగ సందర్భంగా రైతు భరోసా నిధులు రైతు అకౌంట్లలో జమ చేసేందుకు సిద్ధమవుతోంది సంక్రాంతి పండక్కి ముందే నిధులు రిలీజ్ చే యాలని నిర్ణయం తీసుకుంది. దీంతో రాష్ట్రంలోని రైతులందరూ త్వరలోనే రైతు భరోసా డబ్బులు అందుకో నున్నారు యాసంగి

- మిగతా 2లో..



### 90 రోజుల్లో లింగ నిర్ధారణ డయాగ్నొస్టిక్ క్లినిక్స్‌పై

# తనిఖీలు పూర్తి చేయాలి

- అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్
- పీసీపీఎన్‌డీటీ చట్టం అమల్లో నిర్లక్ష్యం అనుమతించం
- లింగ ప్రకటన చేస్తే క్రిమినల్ కేసులు తప్పవు

మహబూబ్‌నగర్ జనవరి 07 ( ప్రజా జ్యోతి బ్యూరో ) జిల్లాలోని అన్ని గర్భిణీ లింగ నిర్ధారణ డయాగ్నొస్టిక్ క్లినిక్స్ మరియు స్కానింగ్ కేంద్రాలను గుర్తించి, 90 రోజుల్లోపు పూర్తిస్థాయి తనిఖీలు నిర్వహించాల్సిందేనని అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) శివేంద్ర ప్రతాప్ అధికారులను ఆదేశించారు.

- మిగతా 2లో..



# హన్వాడలో కాంగ్రెస్ 'బాకీ కార్డు' ఆవిష్కరణ

- ఎన్నికల హామీల అమలులో ప్రభుత్వం విఫలం
- మాజీ మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్

2 లో



# మహిళ దారుణ హత్య

పొలంలో లభ్యమైన మృతదేహం

2 లో



### సంక్రాంతి పండుగకు ముందే

# రైతు భరోసా?

సాగు కోసం ఈ పెట్టుబడి సాయం అందించనుంది శాటిలైట్ సర్వే ఆధారంగా పంటలు వేసిన భూములను ప్రభుత్వం గుర్తిస్తోంది ఈ నివేదిక ఆధారంగా పంట భూములకు మాత్రమే రైతు భరోసా డబ్బులు ఇవ్వనుంది.రైతుబంధు పథకంలో భాగంగా గతంలో ఎకరానికి రూ.5 వేలు అందించేవారు ప్రస్తుతం రైతు భరోసా పథకం కింద ఎకరానికి ప్రభుత్వం రూ.6 వేలు అందిస్తోంది యాసంగి సీజన్లో దాదాపు కోటిన్నర ఎకరాలకు డబ్బులు ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధమైంది గత ఏడాది యాసంగిలో సుమారు 79.54 లక్షల ఎకరాల్లో పంట సాగయినట్లు అధికారులు క్షత్రస్థాయి సర్వే ఆధారంగా గుర్తించారు ఈసారి అంతకంటే ఎక్కువ స్థాయిలో పంట సాగవుతున్నట్లు తెలుస్తోంది. ఇందుకోసం అధికారులు సాగు వివరాలను సేకరిస్తున్నారు ఈ వివరాలన్నీ త్వరలోనే వ్యవసాయశాఖకు అందనుండగా ఆ తర్వాత డబ్బులు రిలీజ్ చేయనున్నారు

ఈ యాసంగి సీజన్కు రైతు భరోసా పథకం అమలు చేయడానికి రూ.9 వేల కోట్లు అవసరమవుతాయని ప్రభుత్వం భావిస్తోంది ఈ మేరకు నిధులు విడుదల చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు సంక్రాంతి పెద్ద పండుగ కావడంతో ముందే రైతులకు నిధులు జమ చేస్తే అన్నదాతల ఆనందం రెట్టింపు అవుతుందని ప్రభుత్వం భావించింది దీంతో పండుగలోపే లబ్ధిదారులందరికీ ఇచ్చేలా ప్రణాళికలు రూపొందించింది.

### 90 రోజుల్లో లింగ నిర్ధారణ డయాగ్నొస్టిక్ క్లినిక్స్‌పై

# తనిఖీలు పూర్తి చేయాలి

కలెక్టర్ కార్యాలయంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఇందిరతో కలిసి ఆయన బుధవారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఈ విషయాన్ని స్పష్టం చేశారు. జిల్లాలో మొత్తం 85 గర్భకాల నిర్ధారణ కేంద్రాలు ఉన్నాయని ఆరోగ్య అధికారులు ఈ సందర్భంగా తెలిపారు. స్కానింగ్ సమయంలో పుట్టబోయే శిశువు లింగాన్ని వెల్లడించడం చట్టవిరుద్ధమని అదనపు కలెక్టర్ హెచ్చరించారు. అన్ని క్లినిక్స్ తమ కేంద్రాల ముందు "లింగ నిర్ధారణ నిషేధం" అనే బోర్డులు తప్పనిసరిగా ప్రదర్శించాలని ఆయన ఆదేశించారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఇందిర మాట్లాడుతూ లింగాన్ని వెల్లడించే వ్యక్తులు, కేంద్రాలపై క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. పీసీపీఎన్‌డీటీ చట్టాన్ని కట్టుదిట్టంగా అమలు చేయాల్సిన అవసరం ఉందని ఆమె పేర్కొన్నారు.

ప్రస్తుతం మహబూబ్‌నగర్ జిల్లాలో స్త్రీ, పురుష నిష్పత్తి 1000 మందికి 964 మహిళలుగా ఉందని, లింగ నిష్పత్తి పరిరక్షణకు కఠిన పర్యవేక్షణ అవసరమని అధికారులు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. కృష్ణ, అదనపు ఎస్పీ రత్నం, డి.ఈ.ఎం.ఓ మంజుల, ఐఎంఏ ప్రతినిధి రామ్‌మోహన్ సహా సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# మహిళ దారుణ హత్య

చిన్నంబావి,జనవరి 7 (ప్రజాజ్యోతి)


?చిన్నంబావి, జనవరి 07: వారం రోజుల క్రితం అదృశ్యమైన మహిళ శవమై కనిపించిన ఘటన వనపర్తి జిల్లా చిన్నంబావి మండలంలో కలకలం రేపింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బ్బైం గ్రామానికి చెందిన గుంటి రాధ (40) ఈ నెల 1వ తేదీన ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. ఆమె కుమార్తె మేఘన ఫిర్యాదు మేరకు చిన్నంబావి ఎస్ఐ నాగరాజు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.?మృతురాలి కాల్ డేటా ఆధారంగా అమ్మాయిపల్లికి చెందిన కురువ మౌలాలి అనే వ్యక్తిని పోలీసులు విచారించగా అసలు విషయం వెలుగులోకి వచ్చింది. నిందితుడు కొప్పునూర్ గ్రామ శివారులో కౌలుకు పొలం తీసుకున్న కంది చేనులో రాధ మృతదేహాన్ని పోలీసులు గుర్తించారు.నిందితుడు పోలీసుల ఎదుట లొంగిపోయినట్లు సమాచారం.మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం వనపర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఇతర కారణాలు ఉన్నాయా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు.చేస్తున్నారు.పోలీసుల కఠిన విచారణలో , ఆమెను హత్య చేసినట్లు అంగీకరించినట్లు తెలిపారు. ప్రస్తుతం అదుపులోకి తీసుకుని కేసు దర్యాప్తు కొనసాగిస్తున్నారు. త్వరలోనే మీడియా ముందు వివరాలను వెల్లడిస్తామన్నారు అధికారులు తెలిపారు

## పోక్సో కేసులో నిందితుడికి 20 ఏళ్ల కఠిన కారాగార శిక్ష

### – బాధిత బాలికకు రూ.5 లక్షల పరిహారం, దర్యాప్తు బృందాన్ని అభినందించిన జిల్లా ఎస్పీ జానకి

**మహబూబ్‌నగర్ జనవరి 07 ( ప్రజా జ్యోతి బ్యూరో )**

మహబూబ్‌నగర్ జిల్లాలో మైనర్ బాలికపై లైంగిక దాడి కేసులో మహిళలు ఒ పిల్లలపై నేరాల (పోక్సో) ప్రత్యేక న్యాయస్థానం కీలక తీర్పు వెలువరించింది. భూత్పూర్ మండలం కొత్తూరు గ్రామానికి చెందిన చిట్లపల్లి సతయ్య (47), వృత్తి వ్యవసాయం, తేదీ 23-05-2023న మైనర్ బాలికపై లైంగిక దాడి చేసినట్లు నేరం రుజువుకావడంతో న్యాయస్థానం అతనికి 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.10,000 జరిమానా విధించింది. అలాగే బాధిత బాలికకు రూ.5 లక్షల పరిహారం చెల్లించాలని కోర్టు ఆదేశించింది. ఈ






కేసులో మొత్తం ఎనిమిది మంది సాక్షలను కోర్టులో ప్రవేశపెట్టి వాదనలు వినిపించగా, అప్పటి భూత్పూర్ ఎస్ఐ బాస్కర్ రెడ్డి కేసు నమోదు చేశారు. అనంతరం భూత్పూర్ సీఐ రజిత రెడ్డి సమగ్ర దర్యాప్తు నిర్వహించి చార్జ్‌షీట్ దాఖలు చేశారు. ప్రస్తుతం భూత్పూర్ సీఐగా ఉన్న రామకృష్ణ పర్యవేక్షణలో కోర్టు లైజన్ ఆఫీసర్ చంద్రశేఖర్ (పిసి -31), పీసీ అరవింద్, ఏఎస్ఐ బాలకృష్ణలు సాక్షలను కోర్టులో హాజరుపరచడంలో కీలక పాత్ర పోషించారు. కేసు విజయవంతంగా ముగియడానికి కృషి చేసిన పోలీస్ అధికారులు, సిబ్బంది, న్యాయశాఖ అధికారులను జిల్లా ఎస్పీ దరావత్ జానకి అభినందించారు. మహిళలు మరియు బాలల భద్రత పట్ల జిల్లా పోలీసులు కట్టుదిట్టమైన దృక్పథంతో వ్యవహరిస్తూ ఇలాంటి నేరాలపై కఠిన చర్యలు కొనసాగుతాయని ఎస్పీ స్పష్టం చేశారు.

### ఈవీఎంల భద్రత

# అత్యంత కీలకం







సీసీ కెమెరాల పనితీరు,అలారం వ్యవస్థ,లాక్స్, సీల్స్ సాంకేతిక అంశాలను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ ఈవీఎంల భద్రత అత్యంత కీలకమని గోదాం పరిసర ప్రాంతాల్లో నిరంతర నిఘా ఉండేలా చూడాలని,సీసీ కెమెరాల పనితీరును తనిఖీలు నిర్వహించి ఏవైనా సాంకేతిక లోపాలు తలెత్తితే వెంటనే పరిష్కరించాలన్నారు. గోదాములో ప్రవేశ నిబంధనలను కఠినంగా అమలు చేస్తూ,రిజిస్టర్ నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని తెలిపారు.జిల్లా కలెక్టర్ వెంట ఎన్నికల విభాగపు సూపరింటెండెంట్ రవికుమార్,సిబ్బంది,రాజకీయ పార్టీ ప్రతినిధులు ఉన్నారు.

## హన్వాడలో కాంగ్రెస్ 'బాకీ కార్డు' ఆవిష్కరణ

మహబూబ్‌నగర్ జనవరి 07 ( ప్రజా జ్యోతి బ్యూరో ) హన్వాడ మండల కేంద్రంలో మాజీ మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ తరఫున రూపొందించిన 'బాకీ కార్డు' ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రభుత్వం ప్రజలకు బాకీ పడిందని విమర్శించారు. మహిళలు, వృద్ధులు, వికలాంగులకు పెన్షన్లు,కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ పథకాల కింద ఆర్థిక సహాయం,విద్యార్థులకు స్కూటీలు,రైతులకు రైతు భరోసా, రుణ మాఫీ వంటి హామీలు అమలు కాలేదని ఆయన పేర్కొన్నారు. ఈ బాకీలు ఎప్పుడూ చెల్లిస్తారని ప్రభుత్వం స్పష్టంగా చెప్పాలని ప్రజల తరఫున ప్రశ్నించాల్సిన అవసరం ఉందని వి. శ్రీనివాస్ గౌడ్ పిలుపునిచ్చారు.

# ఎల్.ఎఫ్.ఎల్ ప్రధానోపాధ్యుడికి షోకాజ్ నోటీస్

**నాగర్ కర్నూల్ : జనవరి 07 ప్రజా జ్యోతి**

పాఠశాల విధులకు అనధికారికంగా గైర్హాజరౌతూవిధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన సంజయ్ నగర్ కాలనీ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శేఖర్ కు బుధవారం షోకాజ్ నోటీస్ జారీచేయాలని నాగర్ కర్నూల్ మండల విద్యాశాఖాధికారి భాస్కర్ రెడ్డిని నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి రమేష్ కుమార్ ఆదేశించారు.గత రెండు మాసాల క్రితం డి.ఈ.ఓ తనిఖీ చేసిన సందర్భంలో ఎల్ఎఫ్ఎల్ హెడ్మాస్టర్ గైర్హాజర్ పై మెమోను జారీ చేయగా, బుధవారం మరోమారు ఆకస్మికంగా తనిఖీ చేసిన సందర్భంలోనూ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శేఖర్ అనధికారికంగా గైరహాజరైనందుకు శేఖర్ కు షోకాస్ నోటీస్ జారీ చేసి,రెండు రోజుల్లో వివరణ కోరాలని,ప్రధానోపాధ్యాయుడి వివరణ ఆధారంగాఅతనిపై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని ఎం.ఈ.ఓ భాస్కర్ రెడ్డిని డిఈవో ఆదేశించారు.ఉపాధ్యాయులు,ప్రధానోపాధ్యాయులు విధి నిర్వహణలో అలసత్వం వహించినా వారిపైశాఖ పరమైన చర్యలు తీసుకుంటామని డిఇఓ



హెచ్చరించారు.పాఠశాలలో విద్యార్థుల హాజరు ఉపాధ్యాయుల ముఖ హాజరు వివరాలను డీఈవో పరిశీలించారు.

# పోలీస్ స్టేషన్ పనితీరుపై విద్యార్థులకు అవగాహన కల్పించిన ఎస్ఐ





**గద్వాల (ప్రజా జ్యోతి) జనవరి 07:**

గద్వాల రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎస్.ఆర్. విద్యానికేతన్ పాఠశాలకు చెందిన విద్యార్థులకు బుధవారం రోజున గద్వాల రూరల్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు.పోలీస్ స్టేషన్ పనితీరు నిర్మాణ విధానం పోలీసుల విధులపై విద్యార్థులలో అవగాహన కల్పించాలని జిల్లా ఎస్పీ టి.శ్రీనివాసరావు ఆదేశాల మేరకు గద్వాల రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎస్.ఆర్.విద్యానికేతన్ విద్యార్థులకు పోలీస్ స్టేషన్ పనితీరుపై ప్రత్యక్ష అవగాహన కల్పించడం జరిగింది.గద్వాల రూరల్ ఎస్.ఐ.శ్రీకాంత్ విద్యార్థులతో మాట్లాడుతూ..పోలీస్ శాఖ నిర్వర్తించే విధులు, ప్రజలకు అందించే సేవలపై సమగ్రంగా వివరించారు.అత్యవసర పరిస్థితుల్లో డయల్100 సేవల వినియోగం పోలీస్ స్టేషన్‌లో వైర్లెస్ కమ్యూనికేషన్ ద్వారా సమాచారం ఎలా చేరుతుందో జనరల్ డైరీ నిర్వహణ ఎఫ్ఐఆర్ నమోదు విధానం ఎక్కువగా నమోదయ్యే కేసుల స్వరూపం పోలీస్ పెట్రోలింగ్ శాంతిభద్రతల పరిరక్షణకు తీసుకునే చర్యలపై అవగాహన కల్పించారు.అలాగే పోలీస్ స్టేషన్‌లో అమలులో ఉన్న 5ఎస్ విధానం కార్యాలయ ఫైళ్లను క్రమబద్ధంగా నిర్వహించే పద్ధతి గురించి వివరించారు.ప్రస్తుతం పెరుగుతున్న సైబర్ నేరాలపై విద్యార్థులను అప్రమత్తం చేస్తూ సైబర్ మోసాలు ఎలా జరుగుతున్నాయో వివరించారు.సైబర్ నేరాలకు గురైనప్పుడు వెంటనే టోల్ ఫ్రీ నంబర్ 1930 లేదా డయల్100 కు సమాచారం ఇవ్వాలని సూచించారు.తమ చుట్టుపక్కల ఉన్నవారు సైబర్ నేరాల బారిన పడితే కూడా వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు.బాల్య వివాహాలు,బాల కార్మిక వ్యవస్థ వల్ల కలిగే నష్టాలు అపరిచిత వ్యక్తుల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సెల్‌ఫోన్ అధిక వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలపై కూడా విద్యార్థులకు అవగాహన కల్పించారు.చిన్న వయసు నుంచే చదువుపై శ్రద్ధ పెట్టి క్రమశిక్షణతో ముందుకు సాగితే మంచి భవిష్యత్తు నిర్మించుకోవచ్చని తల్లిదండ్రులను గౌరవిస్తూ ఉన్నత చదువులు చదవాలని సూచించారు. ప్రత్యేకంగా విద్యార్థులు డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాలకు పూర్తిగా దూరంగా ఉండాలని అవి భవిష్యత్తును నాశనం చేస్తాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గద్వాల రూరల్ పోలీస్ సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# దాతృత్వం చాటుకున్న నర్సింగ్ అధికారి ఉమా దేవి



## -సాధారణ ఆసుపత్రికి పరికరాల వితరణ

**నాగర్ కర్నూల్:07 జనవరి ప్రజా జ్యోతి**

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలో పనిచేస్తున్న నర్సింగ్ అధికారి ఏ.ఉమాదేవి పలు వార్డులకు రోగుల కొరకు నిత్య ఆరోగ్య సేవలకు అవసరమైన ఆరోగ్య పరికారాలను బుధవారం నాడు అందజేసి దాతృత్వం చాటుకున్నట్లు ప్రభుత్వ సాధారణ ఆసుపత్రి డిప్యూటీ మెడికల్ సూపర్డెంట్ డాక్టర్ వి.శేఖర్ అన్నారు.గర్భిణీలకు అవసరమైన డాప్లర్



మెషీన్,నవజాత శిశువులకు,చిన్నారులకు,అవసరమైన ఇన్ఫాంట్ వేయిన్ ఐడెంటిఫైడ్ మిషన్ పి.ఐ.సి.యు.వార్డుకు,ఆర్థోపెడిక్ వార్డుకు నిత్యం అవసరమైన సిల్వర్ వాకర్ స్టాండ్ ను నర్సింగ్ అధికారి ఏ.ఉమాదేవి అందజేసినట్లు ఆయన తెలిపారు.ఈ సందర్భంగా పలువురు వైద్యులు,సిబ్బంది ఆమెను అభినందించారు.ఈ కార్యక్రమంలో స్త్రీ వైద్య నిపుణులు డాక్టర్. సుప్రియ,చిన్నపిల్లల వైద్య నిపుణులు డాక్టర్. రాజేష్ గౌడ్,డాక్టర్ రాజు,నర్సింగ్ సూపర్డెంట్ మంజుల,హెడ్ నర్సులు పద్మ,అమృత,నిర్మల, నర్సింగ్ అధికారి ఆనంద్ కుమార్,ఇతర నర్సింగ్ అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వాగ్దేవి కాలేజీ ప్రిన్సిపాల్ కి ఉత్తమ అవార్డు

## -అవార్డు అందజేసిన జిల్లా కలెక్టర్



**గద్వాల (ప్రజా జ్యోతి) జనవరి 07:**

గద్వాల శ్రీ వాగ్దేవి జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ బి. విజయలక్ష్మి కి సావిత్రిభాయి పూలే సౌత్ ఇండియన్ ఉత్తమ ఉపాధ్యాయురాలు అవార్డు వచ్చిన సందర్భంగా గద్వాల జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్ ఘనంగా సన్మానించడం జరిగింది.జూనియర్ కళాశాలల నోడల్ అధికారి హృదయ రాజు, వాగ్దేవి కలశాల కరెస్పాండ్ డా.మహేందర్ అభినందనలు తెలిపారు.

# ఉత్సవ విగ్రహాలకు 20 తులాల వెండి కిరీటాలు బహుకరణ





**నాగర్ కర్నూల్:జనవరి 07 ప్రజా జ్యోతి**

శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవస్థానం గోవిందక్షత్రంలోని సీతా రాములు,లక్ష్మణ,హనుమాన్ విగ్రహాలకు బైసాని రమాదేవి సత్యనారాయణ దంపతులు 20 తులాల వెండి కిరీటాలనుచేయించి కమిటీకి అందించారు.కార్యక్రమంలోఆలయ కమిటీ సభ్యులు రమణ కుమార్,ప్రశాంత్ రెడ్డి,సుధీర్,సురేష్,దయాకర్ రెడ్డి, దశరథం,ప్రసాద్,ఆలయ ప్రధాన అర్చకులు శ్రీకాంతాచార్యులు పాల్గొన్నారు.

# ఘనంగా త్యాగరాజ జయంతి

**మల్దకల్ జనవరి 07(ప్రజా జ్యోతి డివిజన్):**

కర్ణాటక సంగీత త్రిమూర్తులలో ఒకరైన త్యాగయ్య త్యాగరాజు త్యాగబ్రహ్మ అనే పేర్లతో పిలువబడే శ్రీ త్యాగరాజ జయంతిని మల్దకల్ లో బుధవారం ఘనంగా నిర్వహించారు.భక్తి మార్గంలో గల త్యాగయ్య విగ్రహానికి శ్రీ స్వయంభూ లక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ పట్వారి ప్రహ్లాద రావు,వేద పండితులు,అర్చకులు, దేవాలయ సిబ్బంది పూలమాలలు వేసి ఘనంగా పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీ తిమ్మప్ప స్వామి దేవాలయంలో పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వేద పండితులను ఆలయ చైర్మన్ శేష వస్త్రంతో సన్మానించారు.



# మున్సిపాలిటీల్లో వార్డుల వారీగా ఓటర్ల జాబితా పకడ్బందీగా చేపట్టాలి

## –జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్







**నాగర్ కర్నూల్: జనవరి 07 ప్రజా జ్యోతి**

మున్సిపాలిటీల్లో వార్డుల వారీగా ఓటర్ల జాబితాపకడ్బందిగా చేపట్టాలని రాష్ట్ర ఎన్నికల సంఘంకమిషనర్ రాణి కుముదిని అన్నారు.బుధవారం హైదరాబాద్ నుండి జిల్లా కలెక్టర్లు,అధికారులతో మునిసిపాలిటీలు,మున్సిపల్ కార్పొరేషన్లకు 2వ, సాధారణ ఎన్నికల నిర్వహణ,ఓటర్ల జాబితాల తయారీ,ప్రచురణ,ఇతర సంబంధిత అంశాలపై ఎన్నికల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్ల పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. నాగర్ కర్నూల్ జిల్లా సమీకృత కార్యాలయంనుండి అదనపు కలెక్టర్ దేవ సహాయం,మున్సిపల్ కమిషనర్లు,అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ బాదావత్ సంతోష్ మున్సిపల్ కమిషనర్లతో మాట్లాడుతూమూడు మున్సిపాలిటీల్లో ఓటర్ల ముసాయిదా జాబితాను వార్డుల వారీగా రూపొందించాలని, ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నిర్ణీత తేదీల్లో ఎలక్ట్రోరల్ జాబితాలు,పోలింగ్ కేంద్రాల వివరాలుఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తుది ఓటర్ల జాబితా సిద్ధం చేయాలన్నారు.పోలింగ్ కేంద్రాల గుర్తింపు,ఓటర్ల జాబితా తయారీ,సిబ్బంది శిక్షణ వంటి అంశాలపై ఆయన స్పష్టమైన దిశానిర్దేశం చేశారు.పోలింగ్ కేంద్రాల ఏర్పాటుతో పాటు ఓట్ల లెక్కింపు కేంద్రాలను గుర్తించి,అవసరమైన మౌలిక వసతులు సిద్ధం చేయాలని.పోలింగ్ కేంద్రాలకు ఓటర్లు సులభంగా చేరేలా ఉండాలని,గుర్తింపు ప్రక్రియను సమర్ధవంతంగా నిర్వహించాలన్నారు. వార్డుల విభజన,పోలింగ్ కేంద్రాల గుర్తింపు,ఓటర్ల జాబితా తయారీ,రిజర్వేషన్ విధానం తదితర అంశాలపై అధికారులతో కలెక్టర్ కులంకషంగా చర్చించి ప్రతి మున్సిపాలిటీ పోలింగ్ కేంద్రాల్లో నామినేషన్ ప్రక్రియ,పోలింగ్,ఓట్ల లెక్కింపు సమయంలో వెబ్‌కాస్టింగ్ నిర్వహించేలా జాగ్రత్తతీసుకోవాలని,ఎన్నికల ప్రక్రియలో ప్రతి దశను నిర్దేశిత మార్గదర్శకాలప్రకారం అమలు చేయాలని ముందస్తు ప్రణాళికతో పనిచేసి ఎలాంటి లోపాలు లేకుండా చూడాలని సూచించారు.అర్హులైన ప్రతి ఓటరును జాబితాలో ఉండేలా విధంగా చర్యలు తీసుకోవాలని,ఎన్నికల రిజర్వేషన్లను నిబంధనల ప్రకారం ఖరారు చేయాలని,మున్సిపాలిటీ వార్డుల వారీగా వివిధ రాజకీయ పార్టీల నుంచి వచ్చిన అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకొని,ఓటర్ల జాబితాను అత్యంత పారదర్శకంగా,పకడ్బందీగా రూపొందించాలని కలెక్టర్ మున్సిపల్ కమిషనర్లకు సూచించారు.

# పురపాలక సంఘం ఓట్ల జాబితాలో గందరగోళం



**కొల్లాపూర్ జనవరి 7 ప్రజా జ్యోతి**

కొల్లాపూర్ పురపాలక సంఘం పరిధిలో ఓట్ల జాబితాలో గందర గోళం నెలకొన్నది 18 ఏళ్లు నిండి కొల్లాపూర్ పట్టణంలో ఓటు హక్కు పొంది ఎమ్మెల్యేలకు ఎంపీలకు కౌన్సిలర్లకు గతంలో ఓట్లు వేసినాము అలాంటిది ఈ ప్రభుత్వంలో స్థానిక ఓటర్ల జాబితాలో పేర్లు మిస్సింగ్ అన్న పేరుతో ఓట్ల జాబితా చేత పట్టుకొని పురపాలక సంఘానికి చెందిన. అధికారులు ఇంటింటికి తిరుగుతూ పలాని పేరు మీదేనా సంబంధించిన వివరాలు ఇవ్వండి మీ ఓటు మిస్సింగ్ లో ఉంది అని చెప్పుకుంటూ తిరుగుతూ ఉన్నారు అది విన్న ఓటర్లు ఆశ్చర్యానికి గురవుతూ మా ఓట్లు మిస్సింగ్ కావడం ఏంటని ఏళ్ల తరబడి ఓట్లు వేస్తూ వస్తున్నామని అలాంటప్పుడు. మధ్యలో మిస్సింగ్ జాబితాలో ఉండడమేంటని ప్రశ్నిస్తున్నారు మరి కొంతమంది మా ఓట్లు కూడా ఉన్నాయో లేవో అని ఎవరైనా ఉద్దేశపూర్వకంగా తొలగిస్తున్నారా అని అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు కాలనీవాసులు మొత్తం మీద 19 వార్డులలో మీ ఓట్లను సరిచూసుకోకుంటే మీ ఓటు హక్కు కోల్పోయే పరిణామాలు లేకపోలేదు మిస్సింగ్ లో ఉన్న వారి పేర్లు గుర్తించకపోవడంతో వాటిని తొలగించే ఏర్పాట్లు కూడా చేస్తున్నట్లు తెలుస్తోంది ఈ ఓట్ల మిస్సింగ్ అధికారంలోపమా రాజకీయ ప్రాబల్యమ ప్రజలు ఆందోళన చెందుతున్నారు.



# శిక్షణ ఫౌండేషన్ రెండవ దశ ఎఫ్ఎల్ఎన్,స్టెమ్ పుస్తకాల పంపిణీ



**గట్టు జనవరి 07(ప్రజా జ్యోతి):**

శిక్షణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గట్టు మండలంలోని 23 ప్రభుత్వ పాఠశాలలకు ఒకటవ తరగతి నుండి ఏడవ తరగతి చదువుతున్న ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు శిక్షణ ఫౌండేషన్ ఎల్ టీ ఐ మైండ్ ట్రీ వారి సహకారంతో రెండవ దశ ఎఫ్ ఎల్ ఎన్ పుస్తకాలను జడ్పీహెచ్ఎస్ చాగదోన గెజిటెడ్ హెచ్ఎం రామ్మూర్తి చేతుల మీదుగా అందించడం జరిగింది.శిక్షణ ఫౌండేషన్ వారు విద్యార్థులలో బేసిక్ లెవెల్స్ ను పెంచాలని ఉద్దేశంతో ఎఫ్ ఎల్ ఎన్ పుస్తకాలను మరియు స్టెమ్ పుస్తకాలను ఇవ్వడం జరిగింది వాటిని విద్యార్థులు తప్పకుండా ఉపయోగించుకోవాలని,గెజిటెడ్ హెచ్ఎం సూచించడం జరిగింది.శిక్షణ ఫౌండేషన్ వారు చేస్తున్న కార్యక్రమాలు చాలా బాగున్నాయని విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని ఈ సందర్భంగా గెజిటెడ్ హెచ్ఎం రామ్మూర్తి సార్ చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం రామ్మూర్తి,పాఠశాల ఉపాధ్యాయులు, శిక్షణ ఫౌండేషన్ మెంటర్స్ హనుమంతు గంగయ్య ప్రేమరాజు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

## వి పద్మావతమ్మ




**నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి జనవరి (ప్రజా జ్యోతి)**

ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు పాటించాలని పిలుపునిచ్చారు పర లీగల్ వాలంటరీ వి పద్మావతమ్మ , బుధవారం నారాయణపేట మండలం బుధవారం పిల్లిగుండ్ల తండాలో గ్రామపంచాయతీ కార్యాలయంలో న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో రహదారి భద్రత 2026 అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు పాటించాలని అన్నారు, రోడ్డు భద్రత నియమాలు పాటించడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరగకుండా ఉంటాయని అన్నారు, కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సీతమ్మ, ఉప సర్పంచ్ బసు నాయక్, వార్డు నెంబర్లు గ్రామ ప్రజలు పాల్గొన్నారు



# మద్దూర్ న్యూ లగాన్ టీం ఘనవిజయం

## మోమినాపూర్ గ్రామ సర్పంచ్ శ్రీదేవి రవికుమార్ చేతుల మీదుగా బహుమతుల ప్రదానం

**మద్దూర్ మండల ప్రతినిది ప్రజాజ్యోతి జనవరి07:**

నారాయణపేట జిల్లా మద్దూరు మండల పరిధిలోని మోమినాపూర్ గ్రామంలో గుళ్ళ నరసింహ యువసేన ఆధ్వర్యంలో నిర్వహించిన మద్దూర్ ప్రీమియం లీగ్ఉ4 క్రిట్ టోర్నమెంట్‌లో మద్దూర్ న్యూ లగాన్ టీం ఛాంపియన్‌గా ఘన విజయం సాధించింది.నారాయణపేట జిల్లాలోని 11 జట్లతో జరిగిన ఈ టోర్నమెంట్‌లో ఫైనల్ మ్యాచ్ మద్దూర్ న్యూ లగాన్ టీం,తిర్లాపురం నారి బొర్రా టీంల మధ్య హోరాహోరీగా సాగింది.ముందుగా బ్యాటింగ్ చేసిన మద్దూర్ న్యూ లగాన్ టీం 12 ఓవర్లలో 70 పరుగులు చేయగా,లక్ష్య చేధనలో తిర్లాపురం నారి బొర్రా టీం 61 పరుగులకే ఆలౌట్ అయింది.ఈ మ్యాచ్‌లో పైకు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్,చందుకు మ్యాన్ ఆఫ్ ది సిరీస్ అవార్డులు లభించాయి.విజేత మద్దూర్ న్యూ లగాన్ టీంకు షీల్డ్‌తో పాటు రూ.70,000 నగదు బహుమతి,రన్నరప్ టీంకు షీల్డ్‌తో పాటు రూ.35,000 నగదు బహుమతి అందజేశారు.ఈ కార్యక్రమంలో మోమినాపూర్ గ్రామ సర్పంచ్ శ్రీదేవి రవికుమార్,గోవిందు,మల్లికార్జున,మహేందర్ రెడ్డి,యాసిన్,చందు,జి.రఘు,బుగ్గప్ప,బి.వెంకట్,గ్రామ పెద్దలు,క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.







# మా పొలాలకు దారి చూపించండి ఆవేదన

**గద్వాల (ప్రజా జ్యోతి) జనవరి 07:**
గద్వాల నియోజకవర్గం ధరూరు మండలం కొత్తపాలెం గ్రామ రైతులు పంట భూములకు వెళ్లడానికి గత 200 సంవత్సరాలు పైగా ఉన్న బాటను ఉన్నఫలంగా బందు చేసి కంచవేశారని కలెక్టర్ కార్యాలయ ఆవరణంలో రైతులు నిరసన చేసి జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు.మా పక్క గ్రామం అయినా దోర్నాల గ్రామ శివారులో కొత్తపాలెంకు చెందిన రైతుల పొలాలు వందల ఎకరాలు ఉన్నాయని 60 మంది పైగా రైతులు కూడా ఆ పొలాలను సాగు చేస్తున్నారని ఆ పొలాలు తమ తాతల తండ్రుల నుంచి వచ్చాయని అప్పటినుంచి కూడా దోర్నాల గ్రామ శివారులోని సర్వే నెంబర్ 155 పొలం నుంచి పై పొలాలకు పోవడం జరుగుతున్నదని అప్పట్లో ఆ బండ్లబాటను ఆ రైతులంతా బండ్లు పోయే విధంగా తయారు చేసుకొని ఏళ్ల సంవత్సరాలు దాటిపోయిందని కానీ నేడు అటుగా బండ్లబాటలేదని డి మధుసూదన్ సన్నాఫ్ డి బాబురావు కంచవేసి అటకాయించారని అలా బండ్లబాటను బందు చేస్తే తాము తమ పొలాలకు వెళ్లలేమని ఇక ఆ పొలాలన్నీ బీడ్లుగా అవుతాయని ప్రస్తుతము వరి నాటు సమయమని ఎన్నో ఏళ్ల నుంచి బండ్లబాటను మా గ్రామ రైతులే కాక చుట్టుపక్కల గ్రామ రైతులకు కూడా ఆ బండ్లబాటను వాడుతున్నారని ఇప్పటికిప్పుడు తమ పొలాలకు దారి లేదని కంచ వేయడం దారుణమని ఆ బాటలు బందు చేస్తే తాము ఇక



వ్యవసాయం చేయలేమని ఎన్నో సంవత్సరాల దారినీ దారి లేదని చెప్పడం అన్యాయమని కాబట్టి జిల్లా అధికారులు తక్షణమే చొరవ చూపి తమ పొలాలకు దారి చూపించాలని కొత్తపాలెం రైతులు జిల్లా కలెక్టర్ బి. ఎం.సంతోష్ ను కలిసి తమ మొరను వెళ్ళబుచ్చారు.వెంటనే వేసిన కంచెను తీయించి బాటనుపునరుద్ధరించాలని రైతులు అధికారులను కోరుతున్నారు.

# నేడు కాంగ్రెస్ సర్పంచులు,ఉప సర్పంచులకు సన్మానం

**నాగర్ కర్నూల్ : జనవరి 07 ప్రజా జ్యోతి**



నాగర్ కర్నూల్ పట్టణంలోని తీగల వెంకటస్వామిఫంక్షన్ హాల్ యందు నేడు ఉ:10.00 గంటలకు నియోజకవర్గ వ్యాప్తంగా ఇటీవలే కాంగ్రెస్ పార్టీ నుంచి గెలుపొందిన సర్పంచ్,ఉప సర్పంచులకుఎమ్మెల్సీ కే.దామోదర్ రెడ్డి ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమంలో నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే డాక్టర్.రాజేష్ రెడ్డి బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి నియోజవర్గంలోని కాంగ్రెస్ పార్టీశ్రేణులు అధిక సంఖ్యలోపాల్గొనాలని ఎమ్మెల్యేరాజేష్ రెడ్డి కోరారు.

# 108 సేవలను సద్వినియోగం చేసుకోండి

## జిల్లా ప్రోగ్రాం మేనేజర్ జాన్ సాహిద్ 108 అంబులెన్సులను ఆకస్మిక తనిఖీ



**కల్వకుర్తి,జనవరి 7 (ప్రజా జ్యోతి):**
జీవీకే ఈఎంఆర్ఐ గ్రీన్ హెల్త్ సర్వీసెస్ ఆధ్వర్యంలో నడపబడుతున్న 108 అంబులెన్స్ సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ జాన్ సాహిద్ అన్నారు. మంగళవారం కల్వకుర్తి మండల కేంద్రంలోని వెల్దండ ఊరుకొండ అంబులెన్సును ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అంబులెన్స్ లోని పరికరాలు వాటి పనితీరును మందులను రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాల్




సెంటర్ నుంచి ఎమర్జెన్సీ కాలు వచ్చిన వెంటనే సిబ్బంది అప్రమత్తంగా ఉండి వెంటనే బయలుదేరి బాధితులను ప్రమాదవస్థలి నుంచి ఆసుపత్రికి తరలించాలన్నారు. ప్రతి ఒక్కరూ ఎవరికైనా ఎమర్జెన్సీ ఉన్నచో 108 నెంబర్కు కాల్ చేసి ఉచితంగా అంబులెన్స్ సదుపాయాన్ని పొందగలరని అనవసరంగా ప్రైవేట్ వాహనాలను ఆశ్రయించి డబ్బులు వృధా చేసుకోవద్దని పేర్కొన్నారు. కల్వకుర్తి వెల్దండ ఉరుకొండ మండల కేంద్రాల్లోని అదేవిధంగా మండల పరిసర ల ప్రజలందరూ కూడా 108 అంబులెన్స్ సేవలను ఉపయోగించుకోవాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఈఎంఈ శ్రీనివాసులు, సిబ్బంది శ్రీనివాసులు, మహేష్, రమేష్, ఎల్ల స్వామి, సాయిబాబా, సిబ్బంది ఉన్నారు.

# ఎస్ఐకి శుభాకాంక్షలు తెలిపిన డాక్టర్ ప్రేమ్ కుమార్



**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) జనవరి 07;**
అలంపూర్ నియోజకవర్గం మానవపాడు నూతన ఎస్.ఐ.స్వాతి ని కలిసి శుభాకాంక్షలు తెలిపిన సామాజిక విప్లవ కారుడు డాక్టర్ ప్రేమ్ కుమార్ మానవపాడు పోలీస్ స్టేషన్ కి కొత్త గా నియామకం ఐన సందర్భంగా మర్యాద పూర్వకంగా కలసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

# వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు తప్పనిసరిగా పాటించాలి

## కోస్గి సర్కిల్ ఇన్స్పెక్టర్ సైదులు, మద్దూర్ ఎస్సై విజయ్ కుమార్




**మద్దూర్ మండల ప్రతినిధి ప్రజాజ్యోతి జనవరి07:**
నారాయణపేట జిల్లా మద్దూర్ మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద కోస్గి సర్కిల్ ఇన్స్పెక్టర్ సైదులు, మద్దూర్ ఎస్సై విజయ్ కుమార్ ఆధ్వర్యంలో వాహనదారులకు రోడ్డు భద్రత నియమాలపై విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సీఐ సైదులు మాట్లాడుతూ,రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి వాహనదారుడు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి,నాలుగు చక్రాల వాహనదారులు సీట్‌బెల్ట్ ఉపయోగించాలని తెలిపారు. అధిక వేగంతో వాహనాలు నడపకూడదని,మద్యం సేవించి వాహనం నడపడం,సెల్‌ఫోన్ వినియోగం వంటి నిర్లక్ష్య చర్యల వల్లే ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని హెచ్చరించారు.అలాగే ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘిస్తే చట్టప్రకారం కఠిన చర్యలు తప్పవని ఎస్సై విజయ్ కుమార్ తెలిపారు.రోడ్డు భద్రత నియమాలు పాటించినప్పుడే ప్రాణ రక్షణ సాధ్యమవుతుందని,ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా సహకరించి రోడ్డు ప్రమాదాల సంఖ్యను తగ్గించేందుకు తోడ్పడాలని అధికారులు కోరారు.ఈ అవగాహన కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది,వాహనదారులు పాల్గొన్నారు.



# జాతీయస్థాయి ఖో ఖో పోటీలకు కల్వకుర్తి క్రీడా కుసుమం ఎంపిక

## క్రీడలతో ఉజ్వల భవిష్యత్తు..

**కల్వకుర్తి జనవరి 7 (ప్రజా జ్యోతి):**



క్రీడలతో ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని బచ్పన్ స్కూల్ కరస్పాండెంట్ శ్రీనివాసరావు ప్రిన్సిపాల్ తిషా పేర్కొన్నారు. బచ్పన్ స్కూల్లో 6వ తరగతి చదువుతున్న ఉమర్ ఫారుక్ జాతీయస్థాయి కోకో పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 10 నుండి 14 వరకు గుజరాత్ రాష్ట్రంలోని సూరత్ లో జరిగే సబ్ జూనియర్ కో కో టీలలో ఉమర్ పార్క్ తెలంగాణ రాష్ట్ర జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తాడని వారన్నారు. ప్రతి విద్యార్థి విద్యతోపాటు క్రీడల్లో రాణించాలని వారు పేర్కొన్నారు. ఆటలు ఆడడం వల్ల శారీరక వ్యాయామం తో పాటు ఏకాగ్రత పోటీ తత్వం పెరుగుతుందని వారు పేర్కొన్నారు. చిన్న వయసులో జాతీయస్థాయి కోకో పోటీలకు ఎంపికైన ఫరూక్ కుమార్ ని పలువురు క్రీడాభిమానులు క్రీడాకారులు తల్లిదండ్రులు అభినందించారు.

# బీసీ అభివృద్ధికి చట్టబద్ధమైన సబ్‌ప్లాన్‌ను అమలు చేయాలి

**తహసీల్దారుకు వినతి పత్రం.బితెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర కార్యదర్శి యం.రమేష్‌యాదవ్**

**మునిపల్లి ,జనవరి 7(ప్రజాజ్యోతి):-**

తెలంగాణ రాష్ట్రములోనీ బీ సీ ల అభివృద్ధి కోసం ఎస్సీ, ఎస్టీ ,వర్గాల మాదిరిగా చట్ట బద్ధమైన బీ సీ సబ్ ప్లాన్ ను అమలు చేయాలని కోరుతూ బుధవారం నాడు మునిపల్లి మండలములో తహసీల్దారుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రమేష్ యాదవ్ మాట్లాడుతూ,ప్రభుత్వము అందిస్తున్న పలు సంక్షమ పథకాలు అర్హులయిన బీ సీ ల కు అందటములేదన్నారు.ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ము వచ్చినుండి కూడా ఏ ప్రభుత్వము అధికారము లోకి వచ్చిన ప్రజలకు రాజ్యాంగం ప్రకారం న్యాయము జరుగ లేదన్నారు.రాష్ట్రములో సగానికి పైగా ఉన్న బీ సీ జనాభా పాలకులకు కనిపించటంలేదు అని విమర్శిం చారు.ఉద్యోగ,ఉపాధి,వ్యవసాయ,కూలీల,విద్యా,చేతి వృత్తులు ,రిజర్వేషన్ల ప్రక్రియ లో పూర్తిగా అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు .ప్రతి మండలములో బీ సీ లకు పాఠశాలలు,కళాశాలలు,ఉపాధి,ఉద్యోగ,నైపుణ్యాల కొరకు ప్రత్యేక సంస్థలు ప్రభుత్వము ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్రములో బీ సీ లకు సంబంధించిన సమగ్ర సర్వే ను బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు.సామాజిక ఆర్థిక,రాజకీయ ఉద్యోగ ఉపాధి, సంక్షమ పథకాలు అమలు చేయాలని కోరుతున్నామన్నారు. బి సి పైన ఉన్న




వివక్షతను ప్రభుత్వం విడనాడాలని అన్నారు.రాష్ట్రములో బీ సీ ల హక్కుల పక్షన నిరంతర పోరాటము చేస్తున్న తెలంగాణ రాష్ట్ర రాజ్యాధికార పార్టీ కి ప్రజలు మద్దతు ఇవ్వాలని బి సి ల పక్షన నిరంతర పోరాటము చేయటానికి రాష్ట్రములోని యువకులు,మేధావులు,నిరుద్యోగ,యువతీ యువకులు సానుభూతి పరులు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. బి సి ల కు న్యాయము జరిగేవరకు నిరంతర పోరాటము చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమములో మునిపల్లి మండలము తెలంగాణ రాష్ట్ర రాజ్యాధికార పార్టీ అధ్యక్షలు యూసుఫ్,మండలకార్యదర్శి,శేఖర్,నాయకులు, మైబలి, బి సి సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వినూత్నంగా తపస్ 2026 క్యాలెండర్ ఆవిష్కరణ



**నవ వసంతానికి నాంది విద్యా ప్రగతికి వారధి**

**జనవరి-7 ధన్వాడ (ప్రజాజ్యోతి)**

తపస్ సంస్థ నూతనంగా రూపొందించిన 2026 క్యాలెండర్‌ను ధన్వాడ మండలంలో ఘనంగా ఆవిష్కరించారు ఈ క్యాలెండర్‌లో విద్యారంగానికి సంబంధించిన వినూత్న అంశాలను సమగ్రంగా పొందుపరిచినట్లు మండల విద్యాధికారి గాయత్రి తెలిపారు ప్రతి నెల జరిగే తల్లిదండ్రుల సమావేశాల తేదీలు విద్యార్థుల నో బ్యాగ్ డే బడిబాట కార్యక్రమాలుప్రభుత్వ పాఠశాలల గొప్పతనం వంటి అంశాలను ప్రత్యేకంగా చేర్చడంతో ఈ క్యాలెండర్ విద్యా ప్రగతికి వారధిగా నిలుస్తుందని ఆమె పేర్కొన్నారుఈ కార్యక్రమానికి



ముఖ్యఅతిథిగా తపస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డా అనుపటి మల్లిఖార్జున్ హాజరై మాట్లాడుతూ ఉపాధ్యాయుల సంక్షమమే తపస్ సంస్థ ప్రధాన లక్ష్యమని అన్నారు మండలంలోని ప్రతి పాఠశాలను సందర్శించి ఉపాధ్యాయులకు క్యాలెండర్లు అందజేసి వారి సమస్యలను తెలుసుకోవడం అభినందనీయమని తెలిపారుఈ కార్యక్రమంలోమండల అధ్యక్షులు సురేష్ బాబుప్రధాన కార్యదర్శి రవి వర్మగౌరవ అధ్యక్షులు శేఖర్ గౌడ్‌జిల్లా నాయకులు తిరుపతయ్య రమేష్ చిన్నరాయుడు ఉపాధ్యాయులు శైలజ స్వప్న ప్రవీణ తులసమ్మ లీలబాయి నరసింహా చారి నరేష్ కుమార్ అశోక్ కుమార్ భానుప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

# నో హెల్మెట్ నో ఎంట్రీ టు కలెక్టరేట్

**- ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి : రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్**

**మహబూబ్‌నగర్ జనవరి 07 ( ప్రజా జ్యోతి బ్యూరో)**

జిల్లా కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో ట్రాఫిక్ భద్రతకు ప్రాధాన్యతనిస్తూ "నో హెల్మెట్ నో ఎంట్రీ" నియమాన్ని కఠినంగా అమలు చేస్తున్నట్లు రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ తెలిపారు. కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశాల మేరకు, గత రెండు రోజులుగా హెల్మెట్ లేకుండా కలెక్టరేట్‌లోకి ప్రవేశించే ద్విచక్ర వాహనదారులను అనుమతించడం లేదని వివరించారు. కలెక్టరేట్ ప్రవేశ ద్వారం వద్ద రవాణా శాఖ సిబ్బందితో కలిసి పర్యవేక్షణ నిర్వహించిన అనంతరం ఆయన మాట్లాడుతూ, జనవరి 1 నుంచి 31 వరకు రోడ్డు భద్రతా మాసోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంలో ట్రాఫిక్ నియమాల పాటింపు, రోడ్డు భద్రతపై అవగాహన కల్పించేందుకు రవాణా శాఖ ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు చేపట్టినట్లు పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాల్లో హెల్మెట్ లేని కారణంగా తీవ్ర తలగాయాలతో ప్రాణనష్టం సంభవిస్తున్న సందర్భాలు అధికమని గుర్తుచేస్తూ, ప్రతి ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని ఆయన సూచించారు. హెల్మెట్ ప్రాణాలకు రక్షణ కవచంలాంటిదని, కలెక్టరేట్‌కు వచ్చే అధికారులు, ఉద్యోగులు, ప్రజలు హెల్మెట్ ధరించి రావాలని, అదే విధంగా నాలుగు చక్రాల వాహన దారులు సీటుబెల్ట్ తప్పనిసరిగా ధరించాలని పిలుపునిచ్చారు.

కలెక్టర్ కార్యాలయంలో పనిచేసే సిబ్బంది అందరూ ఆదర్శంగా ఉండి ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా అధికారి పలరాం రఘు, కలెక్టరేట్ పరిపాలన అధికారి సువర్ణరాజ్, మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ వాసుదేవరావు, ఆర్‌టిఏ సభ్యులు సలీం, రవాణా శాఖ మరియు కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.



# తపస్ క్యాలెండర్ ఆవిష్కరణ



**జనవరి 7 (ప్రజా జ్యోతి)**

కృష్ణా మండలంలో తపస్ క్యాలండర్ ఆవిష్కరణ మండల విద్యాశాఖ అధికారి నిజాముద్దీన్ సార్, గుడెబులురు కాంప్లెక్స్ గణేషన్ సార్ చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగిందిని. వివిధ పాఠశాలలో క్యాలెండర్ ఆవిష్కరణ చేయడం జరిగింది.ఉపాధ్యాయుల సమస్యలపై నిరంతరం పోరాట చేయడం జరుగుతుందని పెండింగ్లో ఉన్న ఆరు డిఏ లు మరియు పిఆర్సి ని గవర్నమెంట్ వెంటనే విడుదల చేయాలని ఈ కార్యక్రమంలో తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రవీందర్ రెడ్డి సార్ మక్తల్ గౌరవ అధ్యక్షులు నరసింహారెడ్డి సార్ కృష్ణ మండల అధ్యక్షులు రమేష్ సార్ ప్రధాన కార్యదర్శి మోహన్ నాయక్ సార్ మక్తల్ ఉపాధ్యక్షులు రామాంజనేయులు సార్ పాల్గొనడం జరిగింది.

# రోడ్డు భద్రతపై అవగాహన



**నర్వ జనవరి 7 ప్రజా జ్యోతి**

నారాయణపేట జిల్లా నర్వ మండల కేంద్రంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం విద్యార్థులకు నిర్వహించిన జాతీయ రోడ్డు భద్రత మహా ఉత్సవాల సందర్భంగా మరికల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ _. రాజేందర్ రెడ్డి, నర్వ ఎస్సై పబ్బతి రమేష్ మరియు అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ దీప్తి గారు పాల్గొన్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ను ధరించాలని, అతివేగం ప్రమాదాలకు దారితీస్తుందని మరియు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని అవగాహన కల్పించారు. విద్యార్థులకు రోడ్డు భద్రతపై ప్రతిజ్ఞ చేయించారు మరియు రోడ్డు భద్రత సంబంధిత అంశాలపై క్విజ్ నిర్వహించి బహుమతులు ఇవ్వడం జరిగింది., ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ హనుమంత రెడ్డి, ఉప సర్పంచ్ దండు అజయ్, వార్డు సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# తహసీల్దార్ కార్యాలయంలో తపస్ క్యాలెండర్ ఆవిష్కరణ

**చిన్నంబావి జనవరి 7 (ప్రజాజ్యోతి)**

చిన్నంబావి మండల తహసీల్దార్ కార్యాలయంలో తపస్ చిన్నంబావి మండల శాఖ ఆధ్వర్యంలో నూతన ఆంగ్ల సంవత్సర వాల్, టేబుల్ క్యాలెండర్ల ఆవిష్కరణ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ శ్రీనివాస్ క్యాలెండర్లను ఆవిష్కరించారు.తపస్ మండల అధ్యక్షుడు అనుకలి శివరాముడు, మండల ప్రధాన కార్యదర్శి ఓ. కరుణాకర్ ఆధ్వర్యంలో కార్యక్రమం విజయవంతంగా జరిగింది. ఈ సందర్భంగా తహసీల్దార్ శ్రీనివాస్‌కు తపస్ మండల శాఖ తరఫున కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రాములు, జయవర్ధన్, తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది, తపస్ మండల శాఖ సభ్యులు పాల్గొన్నారు.



# వివేకానందుని ఆశయాలను స్మరించుకోవాలి





### -డిప్యూటీ చీఫ్ లీగల్ ఏయిడ్ కౌన్సిల్ శ్రీరామ్ఆర్య

**నాగర్ కర్నూల్: జనవరి 07ప్రజా జ్యోతి**

రాష్ట్ర హైకోర్టు ఆదేశానుసారం జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ నాగర్ కర్నూల్ చైర్మన్ మరియు సెక్రెటరీ ఆదేశాల మేరకు బుధవారం తెలకపల్లి మండలకేంద్రంలోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ బాలికల రెసిడెన్షియల్ పాఠశాలలో నిర్వహించిన వివేకానంద జయంతి వారోత్సవాల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీ శ్రీరామ్ ఆర్య డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ హాజరయ్యారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రతిఏటాజనవరి 12వ,న వివేకానంద జయంతిని నేషనల్ యూత్ డే గా నిర్వహించుకుంటామని అన్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ఒక వారంరోజులుగా వివేకానంద జయంతి వారోత్సవాలను నిర్వహిస్తున్నామని వివేకానందుని గొప్పతనాన్ని, అతను చేసిన సేవలను స్మరించుకోవాలన్నారు. వివేకానంద చెప్పినట్లుగా లక్ష్యం లేని జీవితం దిక్సూచి లేని ఓడ వంటిది కాబట్టి దృఢమైన సంకల్పంతో మీ లక్ష్యన్ని నిర్దేశించుకోవాలి అని అన్నారు కాబట్టి ప్రతి ఒక్కరు వివేకానందుని ఆదర్శంగా తీసుకొని అతని ఆశయాలను పాటించాలని,జీవితంలో విద్యార్థిదశ అనేదిఒక పునాది వంటిదని,ఈ దశలో అందరూ చదువుపై శ్రద్ధ పెట్టిలక్ష్యం వైపు అడుగులు వేయాలని,అప్పుడే ముందు భవిష్యత్తు అంతా సుఖ సంతోషాలతో ఉంటుంది అని అన్నారు అదేవిధంగా విద్యార్థినిలకు లీగల్ విషయాలకు సంబంధించిన అవగాహన కల్పించి ఫోక్సోచట్టం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు,ఉపాధ్యాయులువిద్యార్థినిలు పాల్గొన్నారు.

# కార్పొరేషన్ ఎన్నికల దృష్ట్యా కాంగ్రెస్ బలోపేతానికి పిలుపు

### - డివిజన్ల వారీగా పర్యటించి నివేదిక ఇవ్వాలి
### -డిసిసి అధ్యక్షుడు అంగంపల్లి సంజీవ్ కుమార్ ముదిరాజ్

**మహబూబ్‌నగర్ జనవరి 07 ( ప్రజా జ్యోతి బ్యూరో )**

మహబూబ్‌నగర్ కార్పొరేషన్ ఎన్నికల నేపథ్యంలో పార్టీని బలోపేతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు అంగంపల్లి సంజీవ్ కుమార్ ముదిరాజ్ పిలుపునిచ్చారు. డివిజన్ల వారీగా పర్యటించి పార్టీ స్థితిగతులపై సమగ్ర నివేదికను సమర్పించాలని ఆయన బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 8 నుండి 13 వరకు డివిజన్ల పర్యటనలను ప్రారంభించాలని సూచిస్తూ, బూత్ స్థాయి కమిటీలు, స్థానిక నాయకులు, నివాసితులతో నేరుగా మమేకమై ప్రజా సమస్యలను గుర్తించాలని, పార్టీపై నమ్మకం పెంచే విధంగా సమన్వయం చూపాలని ఆయన సూచించారు. ప్రతి పర్యటన తర్వాత సమగ్ర నివేదికను సమర్పించాలని ఆదేశించారు. డిసిసి బృందాలుగా ఏర్పాటు చేసిన నాయకులలో లక్ష్మణ్ యాదవ్, ఏపీ మిథున్ రెడ్డి, సాయిబాబా, ఖాజా అజ్మత్ అలీ, ఆనంద్ గౌడ్, సిరాజ్ ఖాద్రి, ఎన్.పీ. వెంకటేష్, ఫయాజ్ అహ్మద్, వినోద్ కుమార్, అమరేందర్ రాజు, బి.అనిత, అవెజ్ అహ్మద్ (ఓ బీ సి విభాగం), ఎం.సురేందర్ రెడ్డి, చంద్రకుమార్ గౌడ్, మధుసూదన్ రెడ్డి, రాములు యాదవ్ ఉన్నారు. వీరు బీ 37ఉ48 విభాగాలను పర్యటించనున్నారు. అలాగే, రాజేందర్ రెడ్డి, హర్ష వర్ధన్ రెడ్డి, జహీర్ అక్తర్, వసంత, సేవా దళ్ బృందాలు కూడా ఆయా డివిజన్లలో పర్యటించి నివేదిక సమర్పించాలని డిసిసి అధ్యక్షుడు ఆదేశించారు.



# ప్రీ మెట్రిక్ స్కాలర్‌షిప్‌ల నమోదు వేగవంతం చేయాలి

### స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్

**మహబూబ్‌నగర్ జనవరి 07 ( ప్రజా జ్యోతి బ్యూరో )**

మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ కార్యాలయం లో బుధవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ ప్రీ - మెట్రిక్ స్కాలర్‌షిప్‌ల అమలుపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల ప్రీ–మెట్రిక్ స్కాలర్‌షిప్‌ల నమోదు తక్కువగా ఉండటానికి గల కారణాలను సంబంధిత విద్యాశాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. స్కాలర్‌షిప్‌ల నమోదు ప్రక్రియను వెంటనే వేగవంతం చేయాలని సంబంధిత షెడ్యూల్డ్ కులాల అబివృద్ధి అధికారిణి, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారులను ఆయన ఆదేశించారు. అలాగే, స్కాలర్‌షిప్ నమోదు కోసం అవసరమైన కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాల జారీని త్వరితగతిన పూర్తిచేయడానికి మండల విద్యాధికారులు సంబంధిత తహసీల్దార్లతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. జిల్లాలోని అర్హులైన అన్ని ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు మార్చి 31 నాటికి వంద శాతం ప్రీ - మెట్రిక్ స్కాలర్‌షిప్ నమోదు పూర్తిచేయాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో మరుగుదొడ్ల కొరత అంశాన్ని కూడా సమీక్షంచారు. అవసరమైన చోట్ల బాలురు, బాలికల కోసం వేర్వేరుగా మరుగుదొడ్ల సదుపాయం వెంటనే కల్పించాలని అధికారులను ఆదేశించారు. అలాగే, ఫిజిక్స్, కెమిస్ట్రీ, గణితం, జీవశాస్త్రం వంటి ముఖ్యమైన విషయాల్లో ఆన్‌లైన్ డిజిటల్ తరగతుల అమలుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ప్రయోగశాలల్లో ప్రయోగాలు నిర్వహిస్తూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని, ప్రాక్టికల్ ఆధారిత బోధనను అమలు చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా విద్యా శాఖ అధికారి ప్రవీణ్ కుమార్, జిల్లా షెడ్యూల్డ్ కులాల అబివృద్ధి అధికారిణి డి.సునీత,జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కె. జనార్ధన్ మండల విద్యాధికారులు (ఎంఈవోలు), పాల్గొన్నారు.

# ఎఫ్ ఎల్ ఎన్ అమలులో టీచర్ సపోర్ట్ విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టాలి.

**కృష్ణ జనవరి 7 /(ప్రజా జ్యోతి)**

స్థానిక ప్రాథమిక పాఠశాల మురహరిదొడ్డి ను కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు గణేష్ సింగ్ పర్యవేక్షంచడం జరిగింది. ఈ పర్యవేక్షణలో భాగంగా పాఠశాలలో అమలు పరుస్తున్న ఎఫ్ ఎల్ ఎన్ కార్యక్రమం గురించి, మాక్ టెస్ట్ నిర్వహణ, ఐటిఈఎమ్ బ్యాంకు లను పరిశీలించి, విద్యార్థులు రాసిన పరీక్ష పత్రాలను పరిశీలించి, దానికి అనుగుణంగా విద్యార్థులను మాక్ టెస్ట్ కు సంబంధించి ప్రశ్నలను అడిగి విద్యార్థులతో సమాధానా లు రాబట్టడం జరిగింది. ముఖ్యంగా ఎఫ్ ఎల్ ఎన్ అమలు పరుస్తున్న 3వ తరగతి విద్యార్థులకు ప్రతిరోజు ఒక గంట సమయం తెలుగు, గణితములకు కేటాయించి ఫిబ్రవరిలో నిర్వహించే పరీక్షకు సంసిద్ధులను చేయాల్సిందిగా తగు సూచనలు ఇవ్వడం జరిగింది. గణిత ప్రశ్నపత్రాన్ని వెనుక నుంచి బొమ్మల ఆధారంగా వివరిస్తే పిల్లలు చాలా తొందరగా, ఆసక్తి తో నేర్చుకునే అవకాశం ఉందని చెప్పడం జరిగింది. ఈ పర్యవేక్షణలో భాగంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఈరన్న గౌడ్ ఉపాధ్యాయులు యం.ఆర్.అజయ్, కుమారి ఆకాంక్ష పాల్గొన్నారు.



# తపస్ క్యాలెండర్ ఆవిష్కరణ



**చిన్నంబావి,జనవరి 7 (ప్రజాజ్యోతి)**

తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) చిన్నంబావి మండల శాఖ ఆధ్వర్యంలో నూతన ఆంగ్ల సంవత్సరానికి సంబంధించిన వాల్, టేబుల్ క్యాలెండర్‌ను బుధవారం ఘనంగా మండల కేంద్రంలోని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి మండల ఎంపీడీవో ఆదర్శ్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. మండల తహసీల్దార్ కార్యాలయ ప్రాంగణంలో జరిగిన ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి పి.ఆర్. రాజేందర్ రావు, దగడపల్లి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు గోవింద్ అనుకలి శివ రాముడు . ఈ సందర్భంగా తపస్ నాయకులు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి సంఘం నిరంతరం పోరాటం చేస్తుందని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న ఆరు డీఏలు, పీఆర్సీని ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తపస్ ఉపాధ్యాయ బృందం సభ్యులు విజయవర్ధిని, మీనాక్ష, రమణమ్మ, జగదీశ్వర్ రెడ్డి, శ్రీనివాస మూర్తి, భరత్ కుమార్, లక్షన్న,మణ్యెంకొండ, లక్ష్మ, శివ నాయక్, రాఘవేంద్ర, మధు, నరేందర్, నర్సింగ్ రావు, రవి, పవన్, గౌతమ్,వెంకటస్వామి, షబానా బేగం, లత, శివలీల, సాయి జ్యోత్స్న, అనూష, కవిత, పుష్పావతమ్మ, పుష్పలత, గణేష్, స్వామి తదితరులు పాల్గొన్నారు

# నల్లకుంట మినీ ట్యాంక్‌బండ్‌లో భారీగా చేపల మృతి

**జడ్చర్ల, జనవరి 07, ప్రజా జ్యోతి**



జడ్చర్ల పురపాలక పరిధిలోని నల్లకుంట మినీ ట్యాంక్‌బండ్‌లో పెద్ద సంఖ్యలో చేపలు మృతి చెందడం కలకలం రేపింది. బుధవారం ఉదయం నీటిమీద తేలియాడుతున్న చేపలను గమనించిన స్థానికులు ఈ విషయాన్ని ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులకు తెలియజేశారు. సమాచారం అందుకున్న వెంటనే బాదేపల్లి మత్స్య సహకార సంఘం ప్రతినిధులు, జిల్లా మత్స్యశాఖ అధికారులు సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. చేపల మృతికి గల నిజమైన కారణాల వెలికితీతకు కుంటలోని నీటి నమూనాలతో పాటు మృతి చెందిన చేపలను పరీక్షల నిమిత్తం ఎర్రవల్లి ల్యాబ్‌కు పంపించినట్లు అధికారులు వెల్లడించారు. ఈ పరిశీలనల్లో ఫీల్డ్ ఆఫీసర్ రాందాస్, ఫిషర్మెన్ కేశవులు, మత్స్య సహకార సంఘం ప్రధాన కార్యదర్శి పండ్ల కృష్ణయ్యతో పాటు, కొనేటి నరసింహులు, వెంకటయ్య, నరసింహులు, జంగయ్య, బీసయ్య తదితరులు పాల్గొన్నారు. అధికారులు ల్యాబ్ నివేదిక వచ్చిన తర్వాత తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# గ్రామ సభలో ప్రశ్నించిన ప్రజలపై దురుసు వైఖరి ఆరోపణలు

**జడ్చర్ల, జనవరి07, ప్రజా జ్యోతి**



చిన్నపల్లి గ్రామ సభలో అభివృద్ధి పనులపై ప్రశ్నించిన గ్రామస్తులను బెదిరిస్తూ, వ్యక్తిగత విషయాలు తీసుకొచ్చి అవమానకరంగా మాట్లాడినట్లు సర్పంచ్ విష్ణువర్ధన్ రెడ్డి పై గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. గ్రామంలో జరుగుతున్న పనులపై స్పష్టత కోరిన వారికి, ఎన్నికల విషయాలను ప్రస్తావిస్తూ నోటికొచ్చినట్టు మాట్లాడారని, ప్రశ్నించే వారిని ప్రత్యేకంగా టార్గెట్ చేస్తున్నారని స్థానికులు తెలిపారు. బీజేపీ తరఫున గెలిచిన ఏకైక బీసీ వార్డ్ మెంబర్ పైనా “ఇలాగే ఉంటే నాలుగు రోజులు కూడా బతకలేరు” అంటూ బెదిరింపు మాటలు వినిపించారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. అభివృద్ధి, ప్రజా సమస్యల గురించి మాట్లాడటమే తప్పయిన నేరంగా మారిందని, గ్రామంలో ప్రశ్నించే ప్రతి ఒక్కరినీ భయభ్రాంతులకు గురిచేసే వాతావరణం నెలకొన్నదని వారు పేర్కొన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన ఎన్నో సంవత్సరాలు గడిచినా, చిన్నపల్లిలో మాత్రం ప్రజాస్వామ్యం కంటే భయంతో కూడిన పాలన కొనసాగుతున్నదని గ్రామస్తులు విచారం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటనలపై సంబంధిత అధికారుల దృష్టి సారించి, ప్రజలు భయపడకుండా ప్రశ్నించే వాతావరణం నెలకొనేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.